RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 21 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 320 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## తొలి రోజే దుమారం

- నీట్, అయోధ్యలో విరాళాల చోరీ, విద్యార్థుల నిరసనలపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళనలు
- పలుమార్లు వాయిదాపడిన ఉభయ సభలు
- 'ఇండియా'కూటమి నేతల ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఉభయసభలు హోరెత్తిపోయాయి
- తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ కు విపక్షాలు పట్టుబట్టాయి


## క్యూఆర్ కోడ్‌తో
# స్మార్ట్ రేషన్

- 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ
- వారం రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠ భద్రతా ఫీచర్లతో కొత్త కార్డుల రూపకల్పన
- ఆగస్టు నుంచి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ
- రేషన్ సరుకులకు జులై 31 లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి




హైదరాబాద్

తెలంగాణలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ప్రస్తుతం వినియోగిస్తున్న కాగితపు కార్డుల స్థానంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ప్లాస్టిక్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనుంది. వారం రోజుల్లోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభించేందుకు పౌరసరఫరాల శాఖ ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. హైదరాబాద్‌లో జరిగే ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పీవీసీ స్మార్ట్ కార్డుల రూపంలో రేషన్ కార్డులు ఇవ్వడం ఇదే తొలిసారి. ప్రస్తుతం - మిగతా3లో




## ఆపదలో అండగా...
## ఆర్టీసీ ఒకే కుటుంబం!

- కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి రూ. 90.85 లక్షల ఆర్థిక సాయం అందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.
- గత ప్రభుత్వాల కాలంలో ఆర్టీసీ కార్మిక సంఘాలను ఎత్తివేసి, నిరంకుశంగా వ్యవహరించారు

హైదరాబాద్

టీజీఎస్ ఆర్టీసీ కేవలం ఒక రవాణా సంస్థ మాత్రమే కాదని... వేలది మంది ఉద్యోగుల ఉమ్మడి కుటుంబమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులు 'చేయూత' కార్యక్రమం ద్వారా - మిగతా3లో




## కోరలు చాస్తున్న పేదరికం

- పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం..
- పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం
- గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం
- పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువ ప్రభావం

## 'అపార్' తల్లిదండ్రుల ఇష్టం

- సమ్మతి పత్రంలో ఆప్ట్-అవుట్ ఆప్షన్ ఉండాల్సిందే
- ఆ మేరకు సవరణలు చేపట్టాలి
- సీబీఎస్ఈకి ఆదేశాలు జారీ చేస్తామన్న సుప్రీంకోర్టు
- దేశవ్యాప్తంగా ఒడిశా హైకోర్టు తీర్పు అమలుకు నిర్ణయం





## డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి

- కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

## తెలంగాణలో భూసేకరణకు
# ప్రత్యేక చట్టం

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు!
- రాష్ట్రవ్యాప్తంగా ల్యాండ్ పూలింగ్ చట్టానికి ప్రభుత్వం కసరత్తు
- భూమి కోల్పోయే రైతులకు అభివృద్ధి చేసిన స్థలాలు
- ముసాయిదా బిల్లుకు తుది రూపు



హైదరాబాద్

తెలంగాణలో భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకొచ్చేందుకు అధికార యంత్రాంగం వేగంగా కసరత్తు ప్రారంభించింది. తెలంగాణ కాంప్రహెన్సివ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్లానింగ్ బిల్లు-2026 ప్రాథమిక ముసాయిదా సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. ఈ బిల్లులో ఏమేం అంశాలు ఉండాలో సీఎస్ సంజయ్‌జాజు పురపాలక, రోడ్లు-భవనాలు, ఇరిగేషన్, రవాణా తదితర శాఖలు, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో గురు, శుక్రవారాల్లో సెక్రేటరియట్‌లో చర్చలు చేశారు. ఈ ముసాయిదా బిల్లుకు తుది రూపు ఇచ్చేందుకు అధికారుల కసరత్తు - మిగతా3లో



## అంతరిక్ష రంగంలో యువత అద్భుతాలు

- వర్షాలు బాగుండాలి
- వర్షాకాల సమావేశాలూ బాగుండాలి
- రెండూ బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభంలో మోదీ పిలుపు
- "దేశ పురోగతిలో యువత పాత్ర అత్యంత కీలకం
- వారి సామర్థ్యాలు, ఆకాంక్షలు అంతరిక్షమంత విశాలమైనవి.
- 56 ఏళ్ల యువకుని గురించి మాట్లాడట్లేదు
- రాహుల్‌కు మోదీ చురక

## ఎల్ నినోను ఎదుర్కొంటాం




- రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది
- ఎలాంటి ప్రకృతి విపత్తులనైనా సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను ఆదుకుంటాం
- మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి

మహాన్ న్యూస్

# షీలా దీక్షిత్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం షీలా దీక్షిత్ గారి జననము 31 మార్చ్ 1938 రోజున జననము మరణము 20 జూలై 2019 భారతీయ రాజకీయ నాయకురాలు ఆమె ఢిల్లీ ముఖ్యమంత్రిగా 1998 నుండి 2013 వరకు పనిచేసింది ఆమె అత్యధిక కాలం ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మహిళ రాజకీయ నాయకురాలిగా గుర్తింపు పొందింది ఆమె భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఢిల్లీలో జరిగిన మూడు వరుస ఎన్నికల్లో విజయాన్ని సాధించి రికార్డు సృష్టించింది ఆమె ఢిల్లీ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించింది 2013 డిసెంబర్లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విజయం సాధించాడు అతను ఢిల్లీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టాడు 2017 ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆమెను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది తర్వాత ఆమె ఉపసంహరించుకుంది ఆమె 2019 జనవరి 10న ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి చేపట్టింది ఆమె 2014 మార్చి 11వ తేదీన కేరళ గవర్నర్గా పదవిని చేపట్టింది కానీ 2014 ఆగస్టు 25న ఆ పదవికి రాని రాజీనామా చేసింది ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి పదవి కాలం 3 డిసెంబర్ 1998 నుండి 8 డిసెంబర్ 2013 వరకు శాసనసభ్యులు న్యూఢిల్లీ గోల్ మార్కెట్ నుండి 1998 నుండి 2008 వరకు పార్లమెంటు సభ్యులు పార్లమెంటు నియోజకవర్గం నుండి పదవీకాలం 1984 నుండి 1989 వరకు భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలు మహిళల హోదా ఐక్యరాజ్యసమితి కమిషన్ పదవీకాలం 1984 నుండి 1989 వరకు వ్యక్తిగత వివరాలు వీరి జననం 31 మార్చ్ 1938 కపూర్తాల పంజాబ్ రాష్ట్రం ప్రవీణ్సీ బ్రిటిష్ భారత దేశం మరణం 20 జూలై 2019 వయస్సు 81 సంవత్సరములు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ జీవిత భాగస్వామి వినోద్ దీక్షిత్ సంతానం ఇద్దరూ పూర్వ విద్యార్థి ఢిల్లీ విశ్వవిద్యాలయం మూలం గవర్నమెంట్ ఆఫ్ ఢిల్లీ ప్రారంభ సంవత్సరాలు శీలా కపూర్ పంజాబ్ రాష్ట్రంలోని కపూర్తలను పంజాబ్ కత్రి కుటుంబంలో 1938 మార్చ్ 31న జన్మించింది ఆమె న్యూఢిల్లీలోని జీసస్ అండ్ మేరీ స్కూల్లో కాన్వెంట్ విద్య అభ్యసించింది ఢిల్లీ విశ్వవిద్యాలయంలో హౌస్ నుండి చరిత్రలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీలో పట్టబదులైనారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్నా ఓ జిల్లాకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఐఏఎస్ గా పనిచేసిన వినోద్ దీక్షిత్తో ఈమె వివాహం జరిగింది రాజకీయ జీవితం షీలా దీక్షిత్ 1984 నుండి 1989 వరకు ఉత్తర ప్రదేశ్ లోని కనోజ్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున లోక్సభ సభ్యురాలిగా పనిచేసింది పార్లమెంటు సభ్యురాలిగా ఆమె లోక్సభలో అంచనాల కమిటీకి తన సేవలను అందించింది ఆమె భారత దేశ 40 సంవత్సరాల స్వాతంత్ర వేడుకలు జవహర్లాల్ నెహ్రూ సంస్మరణ కార్యక్రమాల నిర్వహణ కమిటీలో కూడా పనిచేసింది ఆమె ఐదు సంవత్సరాలు 1984 నుండి 1989 వరకు యునైటెడ్ నేషనల్ ఆన్ స్టాట్యూస్ ఆఫ్ ఉమెన్ కు భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించేది ఆమె 1986 నుండి 1989 మధ్యకాలంలో యూనియన్ మినిస్టర్గా కూడా తన సేవలను అందించింది పార్లమెంటరీ వ్యవహారాల శాఖకు మొదటి మంత్రినిగా పనిచేసింది ఉత్తరప్రదేశ్లో మహిళలపై జరుగుతున్న దురాగతాలకు వ్యతిరేకంగా ఉద్యమించినందుకు గాను ఆమె తన 82 సహచరులతో పాటు ఆగస్టు 1990లో 23 రోజులు పాటు జైలు శిక్ష అనుభవించింది 1992లో బాబ్రీ మసీద్ కూల్చివేత తరువాత పీవీ నరసింహారావుకు వ్యతిరేకంగా మరియు ఆ తర్వాత ఎన్డీ తివారి నాయకత్వం 1994లో అఖిల భారత ఇందిరా కాంగ్రెస్ తివారి పేరుతో తిరుగుబాటు కాంగ్రెస్ను స్థాపించింది 1970 ప్రారంభంలో ఆమె యంగ్ ఉమెన్ అసోసియేషన్ కు చైర్మన్ గా పనిచేసేది ఢిల్లీలో మహిళల కొరకు రెండు వసతి గృహాలు ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషించింది ఆమె ఇందిరాగాంధీ మెమోరియల్ ట్రస్ట్ కు సెక్రటరీగా కూడా బాధ్యతలు చేపట్టింది 1998 పార్లమెంటు ఎన్నికలలో తూర్పు ఢిల్లీ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లాల్ బిహారి తివారి చేతిలో ఓడిపోయింది తర్వాత ఆమె 1998లో ఢిల్లీకి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి 2013 వరకు 15 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగింది ఆమె నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించింది 2008లో ఢిల్లీ శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందింది 2013 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఆమె పార్టీ అరవింద్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ చేతిలో ఓడిపోయింది ఆమె ఢిల్లీ శాసనసభ నియోజకవర్గంలో పోటీ చేసి అరవింద్ చేతిలో, 25,864, ఓట్ల తేడాతో ఓడిపోయింది ఆమె 2013 డిసెంబర్ 8న తన పదవికి రాజీనామా చేసింది కానీ 2013 డిసెంబర్ 28 వరకు




ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగింది ఆమె 2014 మార్చిలో కేరళ గవర్నర్గా బాధ్యతలు చేపట్టింది కానీ ఐదు నెలల తర్వాత రాజీనామా చేసింది వ్యక్తిగత జీవితం ఆయా పశ్చిమబెంగాల్ మాజీ గవర్నర్ ఉమాశంకర్ దీక్షిత్ కుమారుడైన వినోద్ దీక్షిత్ను వివాహమాడింది అతను ఐఏఎస్ అధికారిగా పనిచేశాడు అతను రైలు ప్రయాణంలో ఉన్నప్పుడు తన భార్య కుమారుని సమీక్షంలో గుండెపోటుతో మరణించాడు ఆమెకు ఇద్దరు పిల్లలు ఆమె కుమారుడు సందీప్ దీక్షిత్ 15వ లోక్సభలో సభ్యులుగా ఉన్నాడు ఆమె క్రమంగా ఫోర్టిస్ ఎస్కార్ట్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్లో చికిత్స పొందేరి 2018లో ఆమెకు ఫ్రాన్స్ లోని యూనివర్సిటీ హాస్పిటల్ లో గుండె శాసన చికిత్స జరిగింది మరణం ఆమె 2019 జూలై 19న ఎస్కార్ట్ హార్ట్ ఇన్స్టిట్యూట్లో వైద్య చికిత్స కోసం చేరింది చేరిన తర్వాత ఆమె కొంతసేపు వెండిలేటర్లతో ఉంచారు ఆమె ఆరోగ్యం తాత్కాలికంగా కుదుటపడినప్పటికీ 2019 జులై 20 రోజున మధ్యాహ్నం మూడు గంటల 55 నిమిషములకు గుండెపోటుతో మరణించింది ఈ రోజు వారి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి

## పి ఆర్ సి ని అమలు చేయకపోతే ఉద్యమ బాట





పి ఆర్ టి యు టి ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డిలి

**చేవెళ్ల జూలై 20 మహాన్ న్యూస్** ఈరోజు పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వంలో భాగంగా చేవెళ్ల మండలంలో 1. జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ చేవెల్ల 2. జడ్పిహెచ్ఎస్ మల్కాపూర్ 3. జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ చేవెళ్ల పాఠశాలలను సందర్శించడం జరిగింది ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు మరియు పెండింగ్ డీఏలను మంజూరు చేయకపోతే ఉద్యమ బాట తప్పదని జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి గారు తెలిపారు హెల్త్ కార్డులను వెంటనే అమల్లోనికి తీసుకురావాలని అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పనిచేసే విధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి హైకోర్టు ఉత్తర్వుల మేరకు 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం దురదృష్టకరమన్నారు. అదేవిధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ అమలు చేస్తామని చెప్పి దాదాపు మూడు సంవత్సరాలు అయిన అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులలో అసహనం పెరిగిపోతున్నదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను కలుగజేయాలని కోరారు . గౌరవ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి ప్రాతినిధ్యం మేరకు త్వరలో ఇన్ సర్వీస్ టెట్ నిర్వహించబోతున్నారు కావున ఉపాధ్యాయులు సంసిద్ధులు కావాలని కోరారు రేష్నలైజేషన్ జీవో 25 ను సవరించి త్వరలో రేషనలైజేషన్ మరియు బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల శాఖ అధ్యక్షులు దయానందం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాష్ట్ర బాధ్యులు అంజయ్య బలరాం జిల్లా బాధ్యులు వెంకటయ్య గారు బుచ్చిబాబు మండల కార్యదర్శి శివకుమార్ మరియు కుమార్ కరుణాకర్ రెడ్డి వెంకటయ్యగారు వెంకటేశం బాలాజీ పి ఆర్ టి యు టి ఎస్ ప్రాథమిక సభ్యులు అందరూ పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

:సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్



**దుబ్బాక, మహాన్ న్యూస్, జులై 20:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ హేమారాజ్ మీడియాతో మాట్లాడారు. గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ వర్షాకాలంలో ఎక్కువగా విష జ్వరాలు వాంతులు విరోచనాలు మొదలైన సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయని ఆయన సూచించారు వీటి నుండి రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కూడా మాంసాహారాలకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండి కాయ కురలను ఆకుకూరలను మంచిగా శుభ్రపరచుకుని వండుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తీసుకోవాలన్నారు. వంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు అధైర్య పడకుండా ఎలాంటి సమస్యలు ఉన్న ఆసుపత్రికి వస్తే వారికి అన్ని రకాల వైద్య సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పలువురు పాల్గొన్నారు.


## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇబ్రహీం నియామకం

అధిష్టానానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎండి ఇబ్రహీం



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జూలై 20:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇబ్రహీం నియమితులయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పూజజ) ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఎండి ఇబ్రహీం మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్కు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పదవి దక్కడంలో తనకు అండగా నిలిచిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న జిల్లా, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎండి ఇబ్రహీం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## సువర్ణ వనమాల ఈరోజు స్వర్గస్తులైనారు వారికి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గీయులు శ్రీమతి సువర్ణ వనమాల గారు 91 సంవత్సరములు వారు ఈరోజు మరణించడం చాలా బాధాకర విషయం దిబ్భాంతి వ్యక్తపరుస్తూ నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి స్వర్గీయ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు గారి సోదరీమణిగా మరియు మంథని మాజీ సర్పంచ్ స్వర్గీయ సువర్ణ చంటయ్య గారి సతీమణి స్వర్గీయ శ్రీమతి సువర్ణ వనమాల 91 సంవత్సరంలో ఈరోజు, 20,7,2026, ఉదయం 3 గంటల ప్రాంతంలో కరీంనగర్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధాప్య కారణంగా మృతి చెందారు వీరి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని కోరుకుంటూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు వారి యొక్క అంతిమయాత్ర రేపు అనగా తేదీ, 21,7,2026, జూలై మంగళవారం రోజున ఉదయం, 6 ఆరు గంటలకు మంథనిలోని వారి స్వగృహం నుండి రావులచెరువు కట్ట నుండి గోదావరి తీరంలో జరుగును ఈ యొక్క అంతిమయాత్రలో కరీంనగర్ జిల్లాలోని అభిమానులు మరియు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమాన సంఘాల నాయకులు అందరూ పాల్గొని ఆ యొక్క అంతిమయాత్రను దిగ్విజయంగా జరపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి మేనత్తగా మరియు వారి నాన్నగారికి ఒక సోదరిగా అందరూ పాల్గొనాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు 1996 న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మరొక్కసారి స్వర్గస్తులు శ్రీమతి సువర్ణ వనమాల గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి యొక్క ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని వేడుకుంటూ వారి కుటుంబ సభ్యులకు వారి కొడుకులు కోడళ్ళు కూతుళ్లు అల్లుళ్లు అందరికీ ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ మీ కర్నాటి ఓం శాంతి ఓం శాంతి స్వర్గలోక ప్రాప్తిరస్తు

## గుండెపోటుకు గురైన నాలం మదనమోహన్ను పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక,** తేదీ, 20/7/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. ఇటీవల హైదరాబాద్లో గుండెపోటుకు గురై శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న నాలం శ్రీనివాస్ సోదరుడు నాలం మదనమోహన్ను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రామచందర్ ఆదివారం నిర్మల్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి పీఏసీఎస్ చైర్మన్, గంగారెడ్డి మాజీ ఆత్మ చైర్మన్, అనుముల భాస్కర్ బీసీ సంఘం అధ్యక్షుడు, రవి, వినయ్, భూమేష్, నరేందర్, నమస్తే తిరుపతి, లక్ష్మణ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఏ లు సమర్థవంతంగా పని చేయాలి కెఎల్ఆర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం జులై 20** ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ )ను బూత్ స్థాయిలో పని చేసి ప్రతి ఓటర్, ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్స్ ను అందించాలని 17 మంది ఇన్చార్జులు, 4గురు అబ్జర్వర్స్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.టీపీసీసీ అబ్జర్వర్ జగదీష్, సర్ నియోజకవర్గం ఇన్చార్జి దేప భాస్కర్ రెడ్డితో కలిసి తుక్కుగూడ కార్యాలయంలో మండల ఇన్చార్జులు, సర్ -- బిఎల్ఏ లు, అబ్జర్వర్స్ తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ జగదీష్ మాట్లాడుతూ... సర్ తో తప్పుల తడకలు, దొంగ ఓట్లు లేకుండా చూడాలని కోరారు. ఇన్చార్జులపై అబ్జర్వర్స్ ను పెట్టడం వల్ల ప్రతీ ఇంటికీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వెళ్తుందని చెప్పారు. ప్రతీ ఇన్చార్జి, అబ్జర్వర్ కనీసం 25 ఇళ్లకు రోజూ వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఇవాళ సాయంత్రం, రేపు, ఎల్లుండి బూత్ స్థాయి, ఇన్చార్జులతో క్షేత్రస్థాయి పర్యటన చేయాలని కిచ్చెన్నగారు అబ్జర్వర్స్ కు చెప్పారు. సీఎం సూచనలను వివరించారు.నియోజవర్గం స్థాయిలో సర్ అబ్జర్వర్స్ గా దేప భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పుట్టగల్ల జగన్, బొక్క జంగారెడ్డిని నియమించారు. 17 మంది డివిజన్ అధ్యక్షులు, మరో 17 మంది అబ్జర్వర్స్, 540 మంది బూత్ స్థాయి బిఎల్ఏ లతో ఓటర్ సమగ్ర సవరణ బాధ్యతలను కో- ఆర్డినేట్ చేసుకోవాలని 98 మంది సర్ లిఇన్చార్జులకు కేఎల్ఆర్ సూచించారు. ఆగస్టు 3 వరకు ఓటర్ సమగ్ర సవరణలోనే పనిలి చేయాలని స్పష్టం చేశారు.

మహాన్ న్యూస్

# బట్టుకేశ్వర్ దత్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు బటుకేశ్వర్ దత్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బట్కేశ్వర్ దత్ 1900 ల ప్రాంతంలో భారత స్వాతంత్ర సమరయోధుడు అతను భగత్ సింగ్ తో పాటు సెంట్రల్ లెజిస్టేటివ్ అసెంబ్లీలో 1929 ఏప్రిల్ 8న బాంబు దాడి చేసిన వ్యక్తిగా సుపరిచితుడు ఆ తరువాత అతను అరెస్టు అయ్యాడు జీవిత ఖైదును అనుభవించాడు అతను జైలులో రాజకీయ ఖైదీల సౌకర్యాలు హక్కుల విషయంలో చారిత్రాత్మకమైన సత్యాగ్రహాన్ని నిర్వహించాడు అతను హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆన్ అసోసియేషన్కు సభ్యులుగా ఉన్నాడు వీరి జననము 18 నవంబర్ 1910 రోజున కాన్పూర్ భారత దేశంలో జన్మించినాడు మరణం 20 జూలై 1965 వయస్సు 54 సంవత్సరములు మరణ స్థలం న్యూఢిల్లీ భారతదేశం జాతీయత భారతీయుడు ఆర్గనైజేషన్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికం అసోసియేషన్ నౌ జవాన్ భారత్ సభ పేరు పద్దది స్వాతంత్ర సమరయోధుడు జీవిత విశేషాలు బటుకేశ్వర్ దత్ బికేత్ బట్టు మోహన్ అని కూడా పిలుస్తారు అతను గోష్ఠ బిహారి దత్తు కుమారుడు 1910 నవంబర్ 18న బార్ద్వాన్ జిల్లాలోని ఒరియా గ్రామంలో పోలీస్ స్టేషన్ కండగోష్ సమీప బస్సు స్టాప్ కాజు రీతిలో జన్మించాడు బెంగాల్లోని బుర్ద్వాన్ జిల్లాలోని ఖండా మౌసులో కూడా నివసించాడు అతను కాన్పూర్ లోని ఉన్నత పాఠశాల పిపిఎన్ నుండి పట్టబద్ధుడు అయ్యాడు అతను చంద్రశేఖర్ ఆజాద్ భగత్ సింగ్ వంటి స్వాతంత్ర సమరయోధులకు సన్నిహితులు అతను 1924లో కాన్పూర్లో భగత్ సింగ్ ని కలిశాడు భగత్ సింగ్ కాన్పూర్ లోని హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం అసోసియేషన్ లో పనిచేస్తున్నప్పుడు బటుకేశ్వర్ దత్ బాంబు తయారీ గురించి తెలుసుకున్నాడు 1929లో అసెంబ్లీపై బాంబు పేలుడు ఉదంతం భారతదేశంలో భగత్ సింగ్ వంటి విప్లవకారుల పెరుగుదలను అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టం 1915 అమలు చేయాలని నిర్ణయించింది ఈ చట్టం పోలీసులకు స్వేచ్ఛనిచ్చింది ఫ్రెంచ్ ప్రజా ప్రతినిధులు చాంబర్ పై బాంబు దాడి చేసిన ఫ్రెంచ్ అరాచక వాకిలి ప్రభావంతో భగత్ సింగ్ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ లోపల బాంబు పేల్చే తన ప్రణాళికను హిందుస్థాన్ సోషలిస్ట్ పబ్లికం అసోసియేషన్ కి ప్రతిపాదించగా దానికి అంగీకరించింది ప్రారంభంలో బటుకేశ్వర్ ఘట్ సుక్కు దేవల ద్వారా బాంబును అమర్చాలని నిర్ణయించారు భగత్ సింగ్ యూఎస్ ఎస్ఆర్ కు వెళ్ళాడు అయితే తరువాత పథకం మారింది బాంబు పెట్టే పనిని దత్తికి అప్పగించాడు 1929 ఏప్రిల్ 8న సింగ్ దత్తు విజిటర్స్ గ్యాలరీ నుండి పరిగెత్తుకుంటూ అసెంబ్లీ లోపల రెండు బాంబులు విసిరారు బాంబు నుండి వచ్చిన పొగ హాల్ మొత్తాన్ని నింపింది వారు ఇన్ కులాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు హిందీ ఉర్దూలో విప్లవం లాంగ్ లైవ్ కరపత్రాల విసిరారు వాణిజ్య వివాదాలను వ్యతిరేకించడానికి లాలా లజపతిరాయ్ మరణం పై బ్రిటిష్ వారిపై నిరసనగా కరపత్రాలలో పేర్కొని ఉంది ఆ సమయంలో పబ్లిక్ సేఫ్టీ బిల్లు సెంట్రల్ అసెంబ్లీలో సమర్పించబోతుంది ఆ పేలుడులో కొంతమందికి గాయాలు అయ్యాయి మరణాలు లేవు ఈ చర్య కావాలని ఉద్దేశపూర్వకంగానే చేశామని సింగ్ దత్ పేర్కొన్నారు సింగ్ దత్తులను పథకం ప్రకారం అరెస్టు చేశారు డీ ట్రిబ్యున్ ఈ సంఘటనను ఇలా నివేదించింది భారతదేశానికి చెందిన పటేల్ ప్రజా భద్రత బిల్లుపై తన తీర్పును ఇవ్వడానికి లేచినప్పుడు జార్జ్ షూస్టర్ సీటు సమీపంలో ఉన్న గ్యాలరీ నుండి రెండు బాంబులు విసిరారు తీవ్రభయాందోళనతో సభ మొత్తం చెదిరిపోయింది బీ దలాల్ గాయపడ్డాడు మరికొందరు సభ్యులు స్వల్ప గాయాలతో ఉన్నారు భగత్ సింగ్ దత్తులను బ్రిటిష్ వారు అరెస్టు చేశారు పది నిమిషాల తర్వాత అసెంబ్లీ తిరిగి సమావేశమైంది చాంబర్ పొగతో నిండిపోయింది పటేల్ సభను వచ్చే గురువారం వరకు వాయిదా వేశాడు బాల్రాజ్ హోని సంతకం చేసిన ఎర్ర కరపత్రం హిందుస్థాన్ సోషలిస్ట్ పబ్లికం ఆర్మీ చీఫ్ మండిపడుతున్న మంటలో వేశాడు పోలీసులు కౌన్సిల్ హాల్ కు తాళం వేసి సందర్శకుల కదలికలను అడ్డుకున్నారు బాంబు పడినప్పుడు జై సైమన్ రాష్ట్రపతి గ్యాలరీలో ఉన్నారు గాయపడిన వారిలో షష్టర్ బీ దలాల్ రాఘవేంద్రరావు శంకర్రావు ఉన్నారు బెంగాల్ నుండి బటుకేశ్వర్ దత్ పంజాబ్ నుండి భగత్ సింగ్ అరెస్టు అయ్యారు అతని సహచరులు భగత్ సింగ్ సుక్కు దేవదాపర్ తో పాటు బట్కేశ్వర్ దతు పై సెంట్రల్ అసెంబ్లీ బాంబు కేసులో విచారణ జరిగింది 1929లో ఢిల్లీ సెషన్స్ న్యాయస్థానం మరణశిక్ష శృతి సెక్షన్ , 307, పేలుడు పదార్థాల సెక్షన్ 4 చట్టం కింద జీవిత ఖైదు విధించింది అతను సెల్యులార్ జైలు అండమాన్ నికోబార్ దీవులకు బహిష్కరించబడ్డాడు చివరి రోజులు ఘట్కేశ్వర్ దత్ జైలు నుండి విడుదలైన తర్వాత క్షయ వ్యాధి బారిన పడ్డాడు అతను మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు దానికి అతను మళ్లీ నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాడు అతను మోతీ హరి జైలులో ఉన్నాడు బీహార్ లోని చంపారణ్ జిల్లాలో ఉంది భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత అతను 1947 నవంబర్లో అంజలిని వివాహం చేసుకున్నాడు స్వతంత్ర భారతదేశం అతనికి ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరం అతను రాజకీయ జీవితానికి దూరంగా తన మరిచిపోయిన రాజకీయ నాయకుడిగా తన మిగిలిన జీవితాన్ని గడిపాడు బద్కేశ్వర్ ఘత్ సహచరులందరినీ




మరిచిపోయాడు సుదీర్ఘ అనారోగ్యంతో 1965 జూలై 20 తేదీన ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో మరణించాడు పంజాబ్లోని ఫిరోజ్పూర్ సమీపంలోని హుస్సేనివాలలో అతని అంతక్రియలు జరిగాయి అక్కడ అతని సహచరు భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ మృతదేహాలను కూడా చాలా సంవత్సరాల క్రితం దహనం చేశారు అతను చివరలో తన ఏకైక కుమార్తె పాట్నాలో నివసిస్తున్న భారతి బాగుచి దగ్గర నివసించాడు అక్కడ అతని ఇల్లు జక్కన్పూర్ ప్రాంతంలో ఉంది చిన్న విషయం బికే తత్కాలని న్యూఢిల్లీలోని సర్దార్జన్ విమానాశ్రయం ఎదురుగా ఉన్న ప్రధాన ప్రదేశంలో ఉంది బటకేశ్వర్ దత్ మరణం పేరు పెట్టబడింది ఇది న్యూ ఢిల్లీ నగరపాలక సంస్థ ప్రాంతంలో ఎయిమ్స్ కు సమీపంలో ప్రైవేటు రెసిడెన్షియల్ కాలనీ ప్రముఖ రచయిత అనిల్ వర్మ న్యాయమూర్తి దత్ జన్మదినోత్సవం సందర్భంగా విడుదలైన బటుకేశ్వర్ గత్ భగత్ సింగ్ కె సహాయోగి అనే పుస్తకాన్ని రాశాడు దీనిని ప్రభుత్వం ప్రచురించింది భారతదేశ ప్రచురణ జాతీయ పుస్తక ప్రచురణ సంస్థ బటుకేశ్వర్ దత్ పై అన్ని భాషలలో ప్రచురించబడింది మొదటి పుస్తకం ఏది? ఈరోజు బట్కేసర్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# రోడం నరసింహ గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్


ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న రోద్దం నరసింహ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ వీరి జననం 20 జూలై 1933 ఒక భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త ఫ్లూయిడ్ డైనమిక్స్ లో నిపుణుడు ఇతను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా నేషనల్ ఏరోస్పేస్ లేబరేటరీస్ ఎన్ ఏ ఎల్ కు డైరెక్టర్గా బెంగుళూరులోని జవహర్లాల్ నెహ్రూ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్ కేంద్రం జె ఎస్ సిఏఎస్ ఆర్ లోని ఇంజనీరింగ్ మెకానిక్ యూనిట్కు ఛైర్మన్గా పనిచేశాడు ప్రస్తుతం ఇతడు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో గౌరవ ఆశ్చర్యంగా ప్రాట్ అండ్ మిట్ని పీఠాధిపతిగా ఉన్నాడు భారత ప్రభుత్వం ఇతడిని 2013లో దేశపు రెండవ అత్యున్నత పురస్కారం పద్మభూషణంతో సత్కరించింది విద్యావృత్తి ఇతను తన ఇంజనీరింగ్ పట్టాను 1953లో మైసూర్ విశ్వవిద్యాలయానికి చెందిన విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి పొందాడు తర్వాత ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు నుండి 1955 మాస్టర్స్ ఇన్ ఇంజనీరింగ్ పట్టాను పొందాడు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో చదివే సమయంలో అక్కడ సతీష్ ధావన్ తో కలిసి పనిచేశాడు ఇతడు అమెరికాలోని కాలిఫోర్నియాలో టెక్నాలజీ కాలిటెక్ నుండి 1961 లో పీహెచ్డీ డిగ్రీ పొందాడు పీహెచ్డీ సిద్ధాంతం ఇతడు 1962లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఐ ఐ ఎస్ ఈ సి లో చేరాడు ఇతడు అక్కడ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ భాగంలో 1999 నుండి వివిధ హోదాలలో పనిచేశాడు 1982లో ఇతడు సెంటర్ సెంటర్ ఫర్ ఆట్మాస్పియర్ సైన్సెస్ ప్రస్తుతం సెంటర్ ఫర్ ఆత్మసియరిక్ అండ్ ఓషియానిక్ సైన్సెస్ స్థాపించి 1989 వరకు దానికి అధిపతిగా ఉన్నాడు ఇతడు 1984 నుండి 1993 వరకు నేషనల్ ఏరోస్పేస్ లేబరేటరీస్ ఎన్ ఏ ఎల్ కు డైరెక్టర్ గా ఉన్నాడు పలు సంవత్సరాలు కాల్ టెక్కు సందర్శకాచార్యుడిగా సేవలందించాడు ఇతడు 1989 నుండి 1990 మధ్యకాలంలో ఇంగ్లాండ్లోని కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఆచార్యుడిగా పని చేశాడు ఇంకా ఇతను అనేక విదేశీ విద్యాలయాలలో



సందర్శకాచార్యుడిగా పనిచేశాడు ఇతని పరిశోధనలు ముఖ్యంగా ఏరోస్పేస్ లీడ్ డైనమిక్స్ వాతావరణ సంబంధమైన సమస్యలకు చెంది ఉన్నవి ఇతడు భారతదేశంలో ఏరోస్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి సాంకేతిక విధాన నిర్ణయా లలో కీలక భాగస్వామ్యం వహించాడు 1977 నుండి 1979 లలో ఇతడు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కుర్చీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గా ఉన్నాడు అదే సంస్థకు పలు సంవత్సరాలు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్గా సేవలందించాడు పురస్కారాలు ఇతడు తన పరిశోధనలను అనేక సత్కారాలను గౌరవాలను అందుకున్నాడు వాటిలో కొన్ని, 2008లో అకాడమీ ఆఫ్ సైన్సెస్ ద్వారా ట్రీస్ట్ సైన్స్ ప్రైస్, రాయల్ సొసైటీ ఫెలో యూఎస్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ యుఎస్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ లలో విదేశీ అసోసియేటెడ్ గా సభ్యత్వం, అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ సైన్సెస్ గౌరవ సభ్యత్వం, అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటిక్స్ ఆస్ట్రోనాటిక్స్ ఫెలోషిప్, శాంతి స్వరూప్ భట్నాగర్ శాస్త్ర సాంకేతిక పురస్కారం, గుజర్ మల్ మోడీ అవార్డు, పద్మభూషణ్ పురస్కారం 1987, పద్మ విభూషణ్ పురస్కారం 2013, దేశంలోని అన్ని జాతీయ సైన్స్ ఇంజనీరింగ్ అకాడమీ లలో ఫెలోషిప్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు గౌరవ ఫెలోషిప్, ఇంకా ఇతను 15 గ్రంథాలను 200 పరిశోధన పత్రాలను రచించాడు, ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న రోడం నరసింహ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు మరిన్ని జన్మదినాలు జరుపుకొని మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## ఎక్క యాదగిరి గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఎక్క యాదగిరిరావు తెలంగాణ రాష్ట్ర ప్రముఖ చిత్రకారుడు తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం శిల్పి పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎక్క యాదగిరి రావు గారు జననము 20 జూలై 1938 అలియాబాద్ హైదరాబాద్ పాత నగరము పాతబస్తీ తెలంగాణ రాష్ట్రం నివాస ప్రాంతం హైదరాబాద్ ప్రసిద్ధి చిత్రకారులు శిల్పి తండ్రి



నారాయణస్వామి తల్లి నాగమ్మ జననము యొక్క యాదగిరిరావు హైదరాబాద్ పాతబస్తీలోని అలియాబాద్ లో 1938 జూలై 20న జన్మించినాడు వీరి తండ్రి యొక్క నారాయణస్వామి ఉపాధ్యాయులు తల్లి నాగమ్మ జీవిత విశేషాలు నాగమ్మ జానపద గీతాలు అద్భుతంగా పాడేది అలా చిన్నతనం నుండి యాదగిరిరావుకి కలలపై ఆసక్తి కలిగింది హెచ్ ఎస్ సి చదివే సమయంలోనే చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచాడు 1957లో ఇంటర్ పూర్తి చేసి ఎం ఎం ఈ ఈ లో చేరాడు కానీ అది నచ్చక 1957లో కింగ్ కోటి లోని కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ లో చేరాడు శిల్పకళా రంగం కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ లో శిల్పకళవైపు ఆకర్షితుడై ఎస్ కే పార్టీల్ అనే మహారాష్ట్ర టీచర్ దగ్గర చాలా మెలుకువలు నేర్చుకున్నాడు అక్కడ ఉస్మాన్ సిద్ధి కనే టీచర్ వద్ద ఆధునిక శిల్పకళ తెలుసుకొని మోడ్రన్ ఆర్ట్స్ లో కృషి చేయడం ప్రారంభించాడు భారతీయ శిల్పకలను పరిశోధించి లోహా మిథునా శిల్పాన్ని రూపొందించాడు ఈ శిల్పాన్ని ఢిల్లీలోని నేషనల్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ వారు కొనుగోలు చేసి ప్రదర్శించారు మిథున శిల్పం యాదగిరిరావు యొక్క కళా శిల్ప కెరీర్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అమితమైన గుర్తింపు తెచ్చుకుంది తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం నిర్మాణం 1969 లో తెలంగాణ సాయుధ పోరాటం ఊపందుకుంది అలియాబాద్ లో కర్ఫ్ విధించిన సమయంలో పోలీసుల తుపాకి తూటాకు యాదగిరిరావు మిత్రుడైన వెంకటేశ్వరరావు చనిపోయాడు అది చూసి యాదిగిరి రావు గుండె చలించండి ఆ సంఘటన జరిగిన మూడేళ్ల తరువాత తెలంగాణ అమరవీరుల స్వారక స్తూపం ఏర్పాటు కోసం పురపాలక శాఖ డిజైన్ను ఆహ్వానించినప్పుడు యాదగిరి రావు తను ఒక డిజైన్ చేసి పంపించాడు ఆ డిజైన్ను అప్పటి తెలంగాణ మంత్రులైన అంజయ్య మదన్మోహన్ మాణిక్ రావు ఎంఎం హసీము ల కమిటీ ఎంపిక చేసింది అలా ఎక్కడ యాదగిరిరావు తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం రూపశిల్పి అయ్యాడు ఇతర నిర్మాణాలు చెక్కిన చాలా శిల్పాలు దేశ విదేశాల్లోని మ్యూజియాల్లో రష్యాలోని ఇండియన్ ఎంబసీ యూకే జర్మనీ యుఎస్ వేలాలో ఉన్నాయి సుమారు 5ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరపాలక సంస్థ కోసం యాదగిరి రూపొందించిన నెహ్రూ విగ్రహం లాల్ దర్వాజాలో ఉంది గాంధీ విగ్రహాన్ని న్యూఢిల్లీలో పెట్టారు ట్యాంకుబండ్పై సురవరం ప్రతాప్ రెడ్డి విగ్రహం విశాఖ బీచ్ లోని దుర్గాబాయి దేశముఖ విగ్రహం యాదగిరి చెక్కినవే అవార్డులు, పద్మశ్రీ అవార్డు 2017 భారత ప్రభుత్వం, ప్రతిభా రాజీవ్ పురస్కారం 2010 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డిలీట్ 2009 తెలుగు యూనివర్సిటీ, హంస అవార్డు 2001 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గోల్డ్ మెడల్ 1975 హైదరాబాద్ ఆర్ట్స్ సొసైటీ, బంగారు పతకం 1974 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లలిత కళా అకాడమీ, తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు 2017 అవార్డు హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం 2017 జూన్ 2న తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినదు గాను 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ ప్రైవేట్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఒకరు కోటి నగదు పురస్కారాన్ని అందుకున్నాడు గుర్తింపులు 1975లో జరిగిన ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడం లలిత కళ అకాడమీ 1984 యాదగిరిరావు మోనోగ్రాఫ్ పుస్తకాన్ని ప్రింట్ చేయడం ఈరోజు ఎక్కడ యాదగిరి రావు గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## నీలకంఠా తివారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న డాక్టర్ నీలకంఠ తివారి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం డాక్టర్ నీలకంఠ తివారి గారి జననము 20 జూలై 1971 రోజున జన్మించినాడు యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గం ఈయన ఉత్తర ప్రదేశ్ శాసనసభలో వారణాసి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు ఈ నియోజకవర్గానికి 1989 నుండి 2017 వరకు 7 సార్లు శ్యామ్దేవ్ రాయి చౌదరి ప్రాతినిధ్యం వహించాడు 2017లో ఈయన ఎన్నికయ్య వరకు ఈయన 25




జూన్ 1994 నా పూనం తివారి ని వివాహం చేసుకున్నాడు మరియు వారికి సంభవతి వారి 30 తారీకు నవంబర్ అనే కుమారుడు మరియు శంభవితి వారి జననం 21 డిసెంబర్ అనే ఒక కుమార్తె ఉన్నారు నీలకంఠ తివారి రాష్ట్రమంత్రి స్వతంత్ర బాధ్యత ఉత్తరప్రదేశ్ చట్టం మరియు న్యాయం సమాచార క్రీడలు మరియు యువజన సంక్షేమం ప్రస్తుతం పదవిలో ఉన్నాడు పదవీ బాధ్యతలు స్వీకరించిన తేదీ 19 మార్చ్ 2017 నుండి ఉత్తరప్రదేశ్ శాసనసభ్యులు ప్రస్తుత పదవిలో ఉన్నారు 22 మార్చ్ 2017న పదవీ బాధ్యతలు స్వీకరించాడు వ్యక్తిగత వివరాలు పుట్టింది 20 జూలై 1971 వయస్సు 54 సంవత్సరములు భారతదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ సంతానం ఇద్దరు డాక్టర్ తివారి న్యాయ సమాచార క్రీడలు మరియు యువజన సంక్షేమ శాఖలను పొందారు ఆయన ఉత్తర్ ప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రిగా కూడా పనిచేశాడు ఈరోజు వీరి యొక్క పుట్టినరోజు సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం సదా మీ సేవలో కర్నాటి

మహాన్ న్యూస్

# సోనమ్ వాంగ్ చుక్ పోరాటానికి మద్దతుగా నిలుద్దాం..


**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్.** నీట్ పరీక్ష పేపర్ లికేజికి కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చెయ్యాలి.. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్.... సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ ధర్నా చౌక్ లో సోనమ్ వాంగ్ చుక్ కు మద్దతు తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నంది రామయ్య గారు మాట్లాడుతూ... నీట్ పేపర్ లీకేజీ కారకులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టిన సోనం వాంగ్ చుక్ గారిని ఢిల్లీ పోలీసులు బలవంతంగా నిరసన కార్యక్రమాన్ని అడ్డుకొని ఆయనను నిరసన వేదిక నుంచి బలవంతంగా ఎత్తుకెళ్లడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అవుతుందని,చేతనైతే ప్రశ్నాపత్రం లీకేజీ కారకులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి లేకపోతే సొనం వాంగ్ చుక్ గారితో చర్చించి సమస్యలు తెలుసుకొని ఆయన చేస్తున్న ఆమర నిరాహార దీక్షను నిమ్మరసంతో విరమింప చేయించాలి కానీ. ఇదేమీ కాకుండా అధికారంలో ఉన్నాము కదా అని అధికారాన్ని అడ్డం పెట్టుకొని బలవంతంగా నిరసన తెలుపుతున్న సోనం వాంగ్ చుక్ గారిని ఎత్తుకెళ్లడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చెయ్యడమే పార్టీ ఆయనకు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్ పేపర్ లీకేజీ విషయంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆత్మహత్య చేసుకున్న ప్రతి విద్యార్థి




కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కనిపించాలని ఆయన కోరారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేసింతవరకు సిపిఐ (ఎంఎల్)మాస్ నైన్ పోరాడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నిర్మల్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.బక్కన్న, ఎస్.గంగన్న ,వి.మహేందర్ పార్టీ నాయకులు ఎండి.గఫూర్,వర్మ, గిరేమియా,మనోహర్, పి.కిరణ్ గంగామని,లక్ష్మి,వి.గోదావరి,లలిత, కమల,లత తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితములో మరిచిపోలేని పాత జ్ఞాపకాలను నా స్నేహితులతో పంచుకుంటూ ఆయిల్ ఇంజన్లను రిపేరింగ్ చేసి బ్రతికిన నేను 1975 నుండి


**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేను అనగా కర్నాటి మనోహర్ మా నాన్నగారు స్వర్గీయ కర్నాటి చంద్రయ్య మా నాన్నగారు సుమారు 100 సంవత్సరములు క్రితం ప్రొద్దుటూరు వెంకటయ్య గారి గిర్ని నడిపించిన మా నాయన స్వర్గీయ కర్నాటి చంద్రయ్య గారు మరియు తరువాత ఆయిల్ ఇంజన్లు రిపేరింగ్ చేసేవాడు మరియు నేను కూడా మా నాన్నగారి వృత్తిని నేను కూడా ఎంచుకొని మా నాన్నగారి యొక్క అడుగుజాడల్లో నడిచాను అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు ఆ ఆయిల్ ఇంజన్ రిపేరింగ్ చేయుట వలన మరి తరువాత కాలంలో ఆయిల్ ఇంజన్ తో పాటు కరెంటు మోటర్లు వైండింగ్ చేయుట మరియు రిపేరింగ్ చేయుట ఇవన్నీ కూడా నేను రాణిగంజ్ లో నేర్చుకోవడం జరిగింది మరి దివంగత మా నాన్నగారి వద్ద స్వర్గీయులు సయ్యద్ ఇసాక్ అలీ మహేశ్వరం గారు మా నాన్నగారి గారి వద్ద ఆయిల్ ఇంజన్ రిపేరింగ్ నేర్చుకోవడం జరిగింది మరియు మా నాన్నగారు , 5,4,1977, లో మరణించిన తర్వాత నేను చాలా కష్టాలను ఎదుర్కొని చిప్పలపల్లిలో ఒక గుడిసె వేసుకొని అక్కడ కుమ్మరి అంజయ్య మరియు గొల్ల అంజయ్య పెద్ద పటేల్ మల్లారెడ్డి తాత కావలి చంద్రయ్య చాకలి పెంటయ్య కావలి నారాయణ మరియు పూర్తిగా గ్రామస్తులు నాకు సహకరించి 1977 నుండి 1980 వరకు మూడు సంవత్సరములు ఆ యొక్క చిప్పలపల్లి లో నేను ఆయిల్ ఇంజన్ తో వడ్ల గిర్నిని పిండి గిర్నిని అక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగింది మరియు ఆ యొక్క వడ్ల గిర్నిని పిండి గిరిని నడిపించినవాడు కావలి లక్ష్మయ్య ప్రస్తుతం బ్రతికే ఉన్నాడు మరియు అతనికి ఇంకా ఒక పేరు ఉన్నది హోటల్ లక్ష్మయ్య అని పిలుస్తారు చాలా కష్టపడి ఆ యొక్క హోటల్ లక్ష్మయ్య నేను 20 హెచ్ పి ఆయిల్ ఇంజన్ తో వడ్ల గిర్ని ని పిండి గిర్నిని నడిపించి ఆ జమానాలు బ్రతుకును ఈడ్చుకుంటూ మా యొక్క అమ్మ స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ గారి అండదండలతో వారి యొక్క దీవెనలతో మా నాన్నగారి యొక్క అండదండలతో మా నాన్నగారి యొక్క దీవెనలతో మరియు స్వర్గీయులు నా గురువుగారు సయ్యద్ ఇసాక్ అలీ గారు వారు నాకు ఆయిల్ ఇంజన్ రిపేరింగ్ నేర్పించి మంచి సన్మార్గంలో నడిపించిన నా గురువుగారికి మా నాన్నగారికి మా అమ్మగారికి మీ అందరికీ నేను పాదాభివందనాలు చేస్తూ ప్రతిరోజు ప్రతి దినము అనుదినము అనుక్షణం ప్రతిదినము ప్రతిక్షణం మిమ్మల్ని ఉదయం 3 గంటల నుండి 5 గంటల వరకు మీ అందరిని స్మరించుకుంటూ మీ అందరిని జ్ఞాపకం చేసుకుంటూ ధ్యానం చేసుకుంటూ మహేశ్వరం శివగంగా రాజరాజేశ్వర స్వామిని మరియు గట్టుపల్లి వీరాంజనేయ స్వామిని ప్రతిరోజు స్మరించుకుంటూ ఉదయం లేవగానే మీ అందరిని జ్ఞాపకం చేసుకొని నా యొక్క పనులు నిర్వహిస్తాను అందువలన నా యొక్క ఆరోగ్యము చాలా చురుకుగా ఉన్నది అని చెప్పడానికి హర్షిస్తున్నాను గర్విస్తున్నాను రోజు పాత జ్ఞాపకాలను నా స్నేహితులు నా శ్రేయోభిలాషులు నా కుటుంబ సభ్యులు నా కూతుర్లు నా అల్లుళ్ళు నా కొడుకు కోడలు నా మనవాళ్లు మనవరాళ్లు మరియు గ్రామ ప్రజలకు మండల ప్రజలకు మీ అందరికీ కూడా నా జీవిత కష్టసుఖాలను




తెలియపరుస్తూ ఈరోజు నేను ఇంత ఉన్నత స్థితిలో ఉండడానికి కారణం మా నాన్న మా అమ్మ మరియు నా గ్రామస్తులు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మీ అందరి అభిమాని ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు అలాగే బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం సదా మీ సేవలో కర్నాటి

# మాజీ ఐఏఎస్ సి పార్థసారథి కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ మీ కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు పవిత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ని దర్శించుకున్న మాజీ ఐఏఎస్ మా పద్మశాలి ముద్దుబిడ్డ పార్థసారథి గారు వారి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం సంతోషకరమైన విషయం మరియు మా పద్మశాలి జాతిలో మా నేత జాతిలో మా చేనేత జాతిలో ఒక వజ్రం వలె ఒక పద్మము వలె వికసించిన మా పద్మశాలి ముద్దుబిడ్డ సి పార్థసారథి గారు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ఉన్నత పదవులు పొందిన పార్థ సారధి గారు ఎలక్షన్ కమిషనర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన నా జాతి బిడ్డకు నా నేత బిడ్డకు నా చేనేత బిడ్డకు నా పద్మశాలి బిడ్డకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ నిన్ను అభిమానించే కర్నాటి మనోహర్ మహేశ్వరం సి పార్థసారధి గారు 1993 బ్యాచుకు చెందిన ఐఏఎస్ అధికారి ఆయన తెలంగాణ విశ్వవిద్యాలయం కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వర్సిటీ అంబేద్కర్ విశ్వవిద్యాలయాలకు ఇంచార్జ్ ఛాన్సలర్గా నాబార్డ్ పాలకమండలి సభ్యునిగా పనిచేశాడు పార్థసారథి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ గా పని చేసినారు పార్థసారథి గారి జననము 1960 వయస్సు 65 లేదా 66 తెలంగాణ రాష్ట్రం వృత్తి తెలంగాణ ఎన్నికల సంఘం కమిషనర్ పేరు పడ్డది ఐఏఎస్ ఆఫీసర్ జననం విద్యాభ్యాసం సి పార్థసారథి 1960లో తెలంగాణ రాష్ట్రంలో జన్మించినాడు ఆయన బీఎస్సీ అగ్రికల్చర్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సీ అగ్రికల్చర్ ఆగ్రో పూర్తి చేశాడు పార్థసారథి 1988 డిసెంబర్ 4న విజయనగరం ఆర్డీఓ గా బాధ్యతలు చేపట్టాడు అతను 1993లో ఐఏఎస్ అధికారిగా ఎంపికై మొదట ఐఏఎస్ గా ఆదిలాబాద్ జిల్లా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టాడు ఆయన తరువాత అనంతపురం వరంగల్ జిల్లాల జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహించాడు పార్థసారథి 19 జూన్ 2004 నుండి 5 జూన్ 26 వరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా పని చేశారు పార్థసారథి 2006 జూన్ 6 నుండి మార్క్ ఫెడ్ ఎండిగా తర్వాత ఐ అండ్ పి ఆర్ ప్రజా సంబంధాల కమిషనర్ గా ఏపీ ఫిలిం టీవీ థియేటర్ అభివృద్ధి కార్పొరేషన్ ఎండిగా విపత్తు నిర్వహణ కమిషనర్ గా 2011 జూన్ 18 నుండి ఏపీ స్టేట్ ఆఫ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పీడీగా 2014 జూన్ 2న పౌరసరఫరాల శాఖ కమిషనర్ గా వివిధ హోదాల్లో పనిచేశారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2015 ఏప్రిల్ 15 నుండి 2020 ఫిబ్రవరి 4 వ తేదీ వరకు వ్యవసాయ శాఖ కమిషనర్ గా పనిచేశాడు ఆయన వ్యవసాయ సహకార శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న సమయంలో రైతు బంధు పథకం అమలుకు సంబంధించి ప్రతిష్టాత్మక కోచ్ పురస్కారాన్ని అందుకున్నాడు అతను ఫిబ్రవరి 20 20 నుండి ఏప్రిల్ 30 వరకు ఈ పి టి ఆర్ ఐ డైరెక్టర్ జనరల్ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేశాడు గవర్నర్ తమిళ్ సై సౌందర్ రాజన్ ఆమోదంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ పార్థసారధిని 20 20 సెప్టెంబర్ 8న రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ గా నియమించింది 20 20 సెప్టెంబర్ 9న రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టాడు మూడేళ్ల తర్వాత పదవీ కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ 2023 సెప్టెంబర్ 8న పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియా ఆదేశాలు జారీ



చేశాడు ఈరోజు మా పద్మశాలి ముద్దుబిడ్డ మా జాతి బిడ్డ మా నేత బిడ్డ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద దేవాలయము కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న పార్థసారథి గారి కుటుంబ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ నిన్ను అభిమానించే మీ సోదరుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ కోర్ కమిటీ గౌరవ అధ్యక్షుడు అలాగే బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## జయంతి గ్రామం లో సెవెంత్ డే చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.




వీరులపాడు మండలం జయంతి గ్రామంలో సెవెంత్ డే చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన రావు గారు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ఆశీర్వాదం పొందారు. చర్చి నిర్వాహకులకు పాస్టర్లకు, భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘ పెద్దలు జగన్మోహనరావు గారిని సత్కరించారు.

## దూళిపాళ్ళ అన్నపూర్ణమ్మ గారి భౌతిక కాయానికి నివాళులర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



చందర్లపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త ధూళిపాళ్ల ప్రభు గారి మాతృమూర్తి దూళిపాళ్ళ అన్నపూర్ణమ్మ గారి భౌతిక కాయానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి సానుభూతిని తెలియజేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంది వెంకట్రామ రెడ్డి

ఉద్యమకారుల కమిటీ సభ్యుడు రాములు నాయక్‌కు వినతిపత్రం

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 20:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంది వెంకట్రామ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల కమిటీ సభ్యుడు రాములు నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, జాంగారి నర్సింలు, ఆనందీశ్వర రెడ్డి, రవిగౌడ్, వెంకటేష్, వాహెద్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు. వినతిపత్రంలో వారు ప్రధానంగా ఈ డిమాండ్లను ప్రస్తావించారు. నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే ఉద్యమకారుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించడంతో పాటు గౌరవ భృతి చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారులకు తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని వినతిపత్రంలో కోరారు...

## రాజారాం తండాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం



**మహన్ న్యూస్ కథలాపూర్** కథలాపూర్ మండలం రాజారాం తండా గ్రామానికి సోమవారం కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రావడంతో గ్రామస్తులు స్వాగతం పలికారు రాజారాం తండా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామస్తులు ఇటీవల వినతి పత్రం ఇచ్చారు రాజారాం తండాకు బస్సు రాగా గ్రామస్తులు టెంకాయలు కొట్టి డ్రైవర్ కండక్టర్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి నాయక్ ఉప సర్పంచ్ లు ఉన్నారు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551